మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 15
పేజీలు : 3

గురువారం
30 జులై, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ



**టీ మీడియా,జూలై 30,హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇవాళ(బుధవారం జులై 30) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది.ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

# నిబంధనలు ఉల్లంఘిస్తున్న మెడికల్ దుకాణాలు



- నామమాత్రంగానే తనిఖీలు
- యజమానుల మధ్య అధిపత్య పోరాటం

**టి మీడియా, జులై30, అమరావతి బ్యూరో :** మీకు తలనొప్పి వస్తుందా, జ్వరంగా ఉందా, కడుపు నొప్పి, ఒళ్లు నొప్పులు ఇలాంటి అనారోగ్య సమస్యలకు డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే లేదని చాలామంది భావిస్తుంటారు.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమే లేదు. దగ్గరలోనూ ఏదైనా మెడికల్ షాపు ఉంటే చాలు ఆరోగ్యానికి ఇంకా చింత లేదని అనుకుంటారు. ఏ మెడిషన్ వాడితే త్వరగా రికవరీ అవుతారో, రోజుకు ఎన్ని వేసుకోవాలో, ఎన్ని రోజులు వాడాలో కూడా మెడికల్ షాప్? నిర్వాహకులే చెప్పేస్తారు. అప్పుడప్పుడు అధికారులు తనిఖీలు చేయడం, నామమాత్రంగా కేసులు నమోదు చేస్తుంటారు. నిబంధనల ప్రకారం వైద్యుల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వాలి. అలాంటి వారిపై చర్యలు తీసుకునేందుకు .వెనకడుగు వేస్తున్నారు. మెడికల్ షాపులు అడ్డదారుల్లో ముందుకెళ్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా స్టెరాయిడ్స్, యాంటీ బయాటిక్స్, మత్తు ఇంజెక్షన్లు ఇష్టానుసారంగా అమ్మేస్తున్నారు. అర్హులైన వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదన్న నిబంధనను గాలికి వదిలేస్తున్నారు. ఆర్‌ఎంపీ క్లినిక్‌లలోనూ అన్ని విరివిగా దొరుకుతున్నాయి. ఫార్మసీ ఉత్తీర్ణులైన వారు దుకాణంలో ఉండాలి. కానీ యజమానులకు సర్టిఫికెట్లు అమ్ముకుంటున్నారన్న వాదన ఉంది. అవగాహన లేని వారు ఇచ్చే అనవసర మందుల వాడకం వల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది.

### లోపాలు ఇవే

విజయనగరం జిల్లాలో హోల్‌సేల్, రిటైల్ మందుల దుకాణాలు 1,626 ఉన్నాయి. వీటిని పర్యవేక్షించాల్సిన డ్రగ్ రెగ్యులేటరీ అథారిటీకి చెందిన ఉద్యోగులు కేవలం ముగ్గురే ఉన్నారు. దీని కారణంగా పర్యవేక్షణ తూతూ మంత్రంగా సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఫార్మాసిస్టు లేకుండా మందుల విక్రయాలు, అర్హుడైన వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు . ఇచ్చేయడం, యాంటీ బయోటిక్స్ విచ్చలవిడిగా అమ్మేయడం. 40-50 శాతం లోపాలు ఇవేనని అధికారులు చెబుతున్నారు.

అధికారుల తనిఖీలు - తిరగబడ్డ నిర్వాహకులు

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మెడికల్ షాపుల్లో ఔషధ నియంత్రణ అధికారులు జరిపిన తనిఖీలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. అధికారుల దాడులను మెడికల్ షాపుల నిర్వాహకులు, మరి కొంతమంది అడ్డుకున్నారు. దీంతో నందిగామలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఔషధ నియంత్రణ అధికారుల దాడులను దుకాణాల యజమానులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు వ్యతిరేకించారు. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

### మామూలు కోసమే అధికారుల దాడులు

నందిగామలోని రెండు మెడికల్ షాపుల్లో ఔషధ నియంత్రణ అధికారులు దాడులు చేశారు. ఈ సమయంలో అధికారులకు, దుకాణాల యజమానులకు మధ్య వాగ్వాదం నెలకొంది. మామూలు కోసమే అధికారులు దాడులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మెడికల్ షాప్?ల యజమానుల సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు ఆరోపించారు. డ్రగ్ ఇన్?స్పెక్టర్ సురేష్ నెలవారీగా తీసుకునే మామూళ్లు చాలక అదనంగా డిమాండ్ చేస్తున్నారని మెడికల్ షాపుల యజమానులు సురేష్?పై విరుచుకుపడ్డారు. మామూళ్ల అడిగినంత ఇవ్వకపోతే ఈగల్ టీం సిబ్బందిని పంపీ తనిఖీల పేరుతో ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు.

### అధికారులపై ఎదురుదాడి

దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న సమయంలో గొడవ ప్రారంభం కాగా మెడికల్ షాపుల యజమానులు అందరు అక్కడకు చేరుకుని ఔషధ నియంత్రణ అధికారులపై ఎదురుదాడికి దిగడంతో అక్కడ గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ నాయిడు అక్కడకు చేరుకుని ఔషధ నియంత్రణ అధికారులకు అండగా నిలిచి గొడవ జరగకుండా చర్యలు తీసుకున్నారు. అధికారుల తనిఖీలతో నందిగామలో మెడికల్ షాపులన్నింటినీ మూసివేశారు. దీనివల్ల మందుల కోసం ప్రజలు ఇబ్బంది పడ్డారు. తమ విధులను అడ్డుకున్న షాపుల యజమానులు, ఛాంబర్ ప్రతినిధులపై ఔషధ నియంత్రణ అధికారులు పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

### యజమానుల మధ్య అధిపత్య పోరాటం

నందిగామలోని మెడికల్ షాపుల యజమానుల మధ్య ఐక్యత లేకపోవడమే ఈ గందరగోళానికి కారణమని స్థానికులు అనుకుంటున్నారు. దాంతో పాటు అర్హత లేని వారికి అసోషియేషన్?లో కొత్తగా పదవులు ఇవ్వడంతో ఒక వర్గం వారు ఔషధ నియంత్రణ అధికారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని సమాచారం. దీంతో నందిగామలో మెడికల్ షాపుల యజమానుల మధ్య అధిపత్య పోరాటం అధికమై ఈ రకమైన గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఒకరిపై ఒకరు అధికారులకు ఫిర్యాదు చేసుకోవడంతో అధికారులు తనిఖీలకు వచ్చారు. ఈ సమయంలోనే దుకాణాల యజమానులు అధికారులకు అడ్డం తిరగటంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. తమ విధులను నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### ముప్పు జాగ్రత్త

రోగం ఏదైనా కావచ్చు పరుగున వెళ్లి మెడికల్ షాప్?లో మందులు కొనుక్కోవడం చాలా మందికి అలవాటైపోయింది. లోపల సమస్య ఏంటో కచ్చితంగా తెలియకుండానే మందులు వాడేస్తున్నారే గానీ ముప్పు అన్న విషయం మర్చిపోతున్నారు. యాంటీ బయోటిక్స్ అతిగా వాడితే కాలేయం, కిడ్నీ దెబ్బతింటున్నాయి. చాలా మంది ఇలానే అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు అంటున్నారు. జనరిక్ మందులు వాడాలని, వైద్యులు అవే రాయాలని ప్రభుత్వాలు చెబుతున్నా ప్రోత్సహించడం లేదన్న వాదన మరోవైపు వినిపిస్తోంది.

| అంశం | 2023-24 | 2024-25 | 2025-26 |
|---|---|---|---|
| తనిఖీలు: | 1,012 | 1,008 | 248 |
| నిబంధనల ఉల్లంఘన | 229 | 246 | 56 |
| సీజ్: | 02 | 01 | 01 |
| కోర్టు శిక్షలు | 03 | 01 | 0 |

### చర్యలు తప్పవు

మెడికల్ షాప్?ల పర్యవేక్షణలో రాజీపడేది లేదు. మందుల నాణ్యత లోపించినా, శాంపిల్స్ అమ్మినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవుఅని

కె.రజిత, ఔషధ నియంత్రణ సంస్థ, సహాయ నియంత్రణ అధికారిణి విజయనగరం అన్నారు.



# మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదు

- జస్టి స్ వర్మపై సుప్రీంకోర్టు అసహనం
- విచారణకు ఎందుకు హాజరయ్యారని ప్రశ్న





**టీ మీడియా జులై30 ,ఢిల్లీ బ్యూరో :** ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన ఘటనలో అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని జస్టిస్ యశ్వంత్ వర్మ పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. రాజ్యాంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని, దీనిపై ముందే సవాల్ చేయాల్సిందని పేర్కొంది. జస్టిస్ వర్మ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. నోట్ల కట్టలు దొరికిన వ్యవహారంలో త్రిసభ్య విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ జస్టిస్ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.జస్టిస్? వర్మ తరఫు వాదించిన న్యాయవాది కపిల్ సిబల్, న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఆయన తొలగింపు ప్రక్రియ విధానం ప్రమాదకర ఉదాహరణగా నిలిచిపోతుందని అన్నారు. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. జస్టిస్ వర్మ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని పేర్కొంది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు దానిపై చర్య తీసుకునే హక్కు భారత ప్రధాన న్యాయమూర్తికి ఉంటుందని జస్టిస్ దత్తా ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. దీనిపై ముందుకు సాగాలా? వద్దా? అనేది రాజకీయ నిర్ణయమని, కానీ న్యాయవ్యవస్థ ప్రక్రియను అనుసరించిందని సమాజానికి సందేశం పంపాలని పేర్కొంది. ఈ పిటిషన్‌కు సంబంధించిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం రిజర్వ్ చేసింది.అంతకుముందు సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, పలు ప్రశ్నలు సంధించింది. విచారణ పూర్తయి నివేదిక విడుదలయ్యే వరకు జస్టిస్ వర్మ ఎందుకు వేచి ఉన్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కమిటీ నియామకం జరిగినపుడు సుప్రీంకోర్టుకు ఎందుకు రాలేదని, అలాగే విచారణ కమిటీ ముందు ఎందుకు హాజరయ్యారని కూడా అడిగింది. సుప్రీంకోర్టు వెబ్?సైట్?లో ఉంచిన వీడియోను తొలగించాలని ఆశ్రయించారా? అంటూ వర్మ తరఫున న్యాయవాది కపిల్ సిబల్?ను బెంచ్? నిలదీసింది.ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలు ఆర్పేందుకు వెళ్లిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ10 రోజుల పాటు సుదీర్ఘంగా 55 మంది సాక్షులను విచారించింది. వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఫలితంగా రాజీనామా చేయాల్సిందిగా జస్టిస్ వర్మకు సీజేఐ సూచించగా, ఆయన తిరస్కరించారు. దీని ఆధారంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్? ఖన్నా యశ్వంత్? వర్మకు అభిశంసనకు సిఫార్సు చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# ట్రంప్ మాటలు అబద్ధమని మోదీ


## లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ



**టీ మీడియా ,జులై30 ,ఢిల్లీ బ్యూరో :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పలేకపోతున్నారని కాంగ్రెస్ విమర్శించింది. భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంం దాదాపు 30సార్లు చెప్పిన నేపథ్యంలో దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా ట్రంప్ ప్రస్తావన తీసుకురాలేదని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు.కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ చెప్పలేరని, అలా చేస్తే ట్రంప్ సత్యాన్ని బయటపెడతారని లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. "ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి చెప్పలేదు. అక్కడ ఏం జరిగిందో స్పష్టంగా ఉంది. ఆయన ట్రంప్? అబద్ధం ఆడుతున్నారని చెప్పలేకపోతున్నారు. అది అందరికీ తెలుసు. అదే వాస్తవం. ట్రంప్ చెప్పేది అబద్ధమని చెబితే, ఆయనే బహిరంగంగా నిజం చెబుతారు. అందుకే ప్రధాని ఏం చెప్పలేకపోతున్నారు." అని రాహుల్ అన్నారు. వాణిజ్య ఒప్పందం కోసం భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ట్రంప్? అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ స్పష్టం చేసి ఉండాల్సిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభిప్రాయపడ్డారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అబద్ధం చెబుతున్నారని తెలిపేందుకు ప్రధాని మోదీకి ధైర్యం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ విషయంలో ఏదో అనుమానంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని తాము ఎప్పుడూ అంగీకరించలేదని, అది ఇప్పటికీ ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అలాంటిది దీనిని వారు ఎందుకు అంగీకరించారని, ఇందుకు గల కారణాలు ఏంటో వారు దేశానికి చెప్పాలని ఖర్గే ప్రశ్నించారు. "మోదీ తన రెండు గంటల ప్రసంగంలో ఒక్కసారి కూడా ట్రంప్ పేరును ప్రస్తావించలేదు. 'ట్రంప్ అబద్ధం చెబుతున్నారు, అలాంటి అర్థంలేని విషయాలను మేము సహించము' అని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించి, దేశ ప్రతిష్టను వక్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పి ఉండాలి." అని ఖర్గే అభిప్రాయపడ్డారు.అంతకుముందు మంగళవారం ఆపరేషన్ సిందూర్?పై చర్చ సందర్భంగా మాట్లాడిన రాహుల్? గాంధీ, ప్రధాని మోదీకి పలు ప్రశ్నలు సంధించారు. "ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపానని డొనాల్డ్ ట్రంప్ 29 సార్లు చెప్పారు. ఒకవేళ ఆయన అబద్ధం చెప్పి ఉంటే అదే విషయాన్ని సభకు వచ్చి ప్రధానిని చెప్పమనండి. ఆయనకు( ప్రధాని మోదీ) ఇందిరాగాంధీలా ధైర్యం ఉంటే సభకు వచ్చి డొనాల్డ్ ట్రంప్ అబద్ధాలు ఆడుతున్నారని చెప్పమనండి. యుద్ధ విమానాలు కోల్పోలేదని చెప్పమనండి. ఇందిరాగాంధీలో 50 శాతం ధైర్యం ఉన్నా ఈ విషయాలన్నీ సభలో చెప్పమనండి." అని అడిగారు.

# ఉపగ్రహ ప్రయోగం విజయవంతం

## -భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ



**టీ మీడియా ,జులై 30 ,నెల్లూరు:** అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ సంయుక్తంగా అభివృద్ధి చేసిన భూపరిశీలనా ఉపగ్రహం 'నిసార్ సక్సెస్‌ఫుల్‌గా అంత రిక్షంలోకి దూసుకెళ్లింది. మొత్తం 2,392 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని భారత్‌కు చెందిన జి ఎస్ ఎల్వి-ఎఫ్ 16 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి మోసుకెళ్లింది. జీఎస్‌ఎల్‌వీ రాకెట్ నిసార్ ఉపగ్రహాన్ని 740 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య అనువర్తిత కక్ష్యలోకి చేర్చింది.బుధవారం సాయంత్రం సరిగ్గా 5:40 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఈ ప్రయోగం కోసం ఇస్రో, నాసా కలిసి మొత్తం 1.5 బిలియన్ డాలర్లను ఖర్చు చేశాయి. ఈ ప్రతిష్ఠాత్మక మిషన్ ద్వారా భూమి ఉపరితలాన్ని పరిశీలించే విధానంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. అదేవిధంగా సహజ విపత్తులను, పర్యావరణ మార్పులను ట్రాక్ చేయడంలో నిసార్ ఉపగ్రహం కీలకపాత్ర పోషించనుంది.నిసార్ (నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్) అనేది ఒక చారిత్రాత్మక ప్రాజెక్టు అని ఇస్రో, నాసా సైంటిస్టులు చెబుతున్నారు. ఇది డ్యూయల్-ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపెర్చర్ రాడార్ (నాసా ఎల్-బ్యాండ్, ఇస్రో ఎస్-బ్యాండ్) ను ఉపయోగించి భూమిని మొదటిసారిగా పరిశీలించనుందని తెలిపారు. ఉపగ్రహం నిర్ణీత కక్ష్యలోకి చేరిన తర్వాత అది ప్రతి 12 రోజులకు భూమిని, మంచుతో కప్పబడిన ఉపరితలాలను 242 కిలోమీటర్ల వెడల్పుతో అధిక-రిజల్యూషన్ చిత్రాలతో స్కాన్ చేస్తుందని వెల్లడించారు. అందుకోసం మొదటిసారిగా స్వీప్‌సార్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

# మూత పడుతున్న ఆధార్ కేంద్రాలు

- నమోదుకోసం ఇతర జిల్లాలకు పయనం

**-టీ మీడియా,జూలై 30, కామారెడ్డి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకాలు అమలు చేయాలన్నా ఇతర కార్యక్రమాల కింద లబ్ధి పొందాలన్నా పలు అవసరాలకు ఆధార్ కార్డులే ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. అయితే కామారెడ్డి జిల్లాలోని ఆధార్ కేంద్రాలు ఒక్కొక్కటిగా మూతపడడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆధార్ సేవల కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలోని ఆధార్ కేంద్రం సర్వీసులను నిలిపివేశారు.జిల్లాలో 25 మండలాలు ఉన్నాయి. వాటిలో ప్రస్తుతం ఎల్లారెడ్డి, బాన్సువాడ, పిట్లం, కామారెడ్డి, గాంధారి, భిక్కనూరు, జుక్కల్, దోమకొండ మండలాల్లోని ఆధార్ కేంద్రాలు మాత్రమే కొనసాగుతున్నాయి. మిగిలిన 17 మండలాల్లో ఆధార్ సర్వీసులు కరవయ్యాయి. దీంత ప్రజలు ఆధార్ సేవల కోసం పక్క జిల్లాలు, ఇతర మండలాలకు వెళ్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు.

### అన్ని పనులకూ ఇదే ఆధారం

అప్పుడే పుట్టిన శిశువు నుంచి పండు ముసలి వరకు అందరికీ, అన్ని రకాల సేవలకూ ఆధార్ కార్డు అనివార్యమవుతోంది. బ్యాంకు ఖాతాలు, రైతు గుర్తింపు సంఖ్య నమోదు, పింఛన్లు, రేషన్‌కార్డుల మంజూరు, విద్యార్థులకు అపార్, విద్యాసంస్థల్లో ప్రవేశాలు, గ్యాస్ కనెక్షన్, రైతుభరోసా, బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం ఆర్థిక సహాయం తదితరాలన్నింటికీ ఆధార్ కార్డును తప్పనిసరి చేశారు.అయితే, కేంద్రాలు మూతపడుతుండటంతో కొత్త ఆధార్ కార్డుల జారీ, ఇది వరకే ఉన్న కార్డుల్లోని తప్పుల సవరణ, వేలిముద్రలు, కార్డుల నవీకరణ, మొబైల్ నంబర్ అప్?డేట్, పేర్లు, ఇంటి నంబర్ల మార్పు వంటి కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. నిర్వాహకులు చేస్తున్న తప్పిదాల కారణంగా కేంద్రాలు ఇన్‌యాక్టివ్ అవుతున్నాయి.




### స్పందిస్తేనే మేలు

మండలానికి కనీసం ఒకటి చొప్పున శాశ్వత ఆధార్ కేంద్రం ఉండాలని ప్రజలు కోరుతున్నారు. కాగా కామారెడ్డి జిల్లాలో 25 మండలాలు ఉండగా 12 ఆధార్ కేంద్రాలు మాత్రమే కొనసాగుతున్నాయి. కొన్ని రోజుల కిందట వరకు జిల్లా కేంద్రంలో మూడు కేంద్రాలు ఉండగా ఇందులో ఒకదాన్ని తాజాగా ఇన్?యాక్టివ్? చేశారు. ఇలా ఆధార్ కేంద్రాలు మూతపడుతుంటంతో వివిధ మండలాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి సేవలు పొందుతున్నారు. తమ మండలాల్లో ఆధార్ కేంద్రాలు లేకపోవడంతో 20 నుంచి 50 కిలో మీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని కొన్ని మండలాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఆధార్ సేవల కోసం ఇతర జిల్లాలకు

నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల ప్రజలు ఎల్లారెడ్డి, బాన్సువాడకు వెళ్తున్నారు. నాగిరెడ్డిపేట మండల ప్రజలు మెదక్ జిల్లా కేంద్రానికి, బీబీపేట మండల ప్రజలు సిద్దిపేటజిల్లాదుబ్బాకకువెళ్లిఆధార్‌నవీకరించుకుంటున్నారు. బీర్కూర్ మండల ప్రజలు నిజామాబాద్ జిల్లా వర్ని మండలానికి వెళ్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి ఆధార్ కేంద్రాలు లేని మండలాలకు నూతన కేంద్రాలు మంజూరు చేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## శంకర్ గౌడ్ టీచర్ కు ఉద్యోగ పదవి విరమణ

**సన్మానించిన అక్కి శ్రీనివాసులు గౌడ్**




**టీ మీడియా జులై30 పెబ్బేరు:**పెబ్బేరు మండల పరిధిలోని యాపర్ల గ్రామంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పలుసశంకర్ గౌడ్ ను పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పదవి వివరణ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది గత 36 సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థులను మంచి భవిష్యత్తు చేసి సమాజానికి అందించిన టీచర్ కు గత సంవత్సరంలోనే ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగింది. ఈరోజు ఉద్యోగ వివరణ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. తన వృత్తిలో ఎంతోమంది విద్యార్థులకు సేవలు అందించి మంచి భవిష్యత్తును అందించిన టీచర్. పలుస శంకర్ గౌడ్గారికి నీ భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల లోకి వచ్చి ప్రజా సేవ చేసి జనానికి ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ రణధీర్ రెడ్డి మండల గౌడ సంఘం నాయకుడు శ్రీనివాసులు గౌడ్ కటిక శ్రీను డాక్టర్ అల్లి పేరు ప్రధాన ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు బంధుమిత్రులు స్కూల్ విద్యార్థి విద్యార్థినీలుతదితరులు పాల్గొన్నారు%-.--

## పాముకాటుకు గురైన కేజీబీవీ పాఠశాల విద్యార్థిని



**టీ మీడియా, జులై 30 , జోగులాంబ గద్వాల :** ఉండవెల్లి మండలంలోని కలగొట్ల గ్రామంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థిని పాముకాటుకు గురైన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దాక్షాయిని అనే విద్యార్థిని ఉదయం పాఠశాల ఆవరణలో పాముకాటుకు గురైంది. ఈ విషయాన్ని తోటి విద్యార్థులకు తెలపడంతో విషయాన్ని ఉపాధ్యాయులకు చేరవేశారు. దీంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి విద్యార్థిని తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై పాఠశాల ఎస్ఓ పరిమళను ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు.

## కాల్వలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు




**టీ మీడియా, జులై 30 ,మునిపల్లి:** సంగారెడ్డి డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. బుధవారం ఉదయం మునిపల్లి మండలం మక్తక్యాసారం నుంచి సదాశివపేటకు వెళ్తుండగా బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కాల్వలోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 70 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు. కానీ అదృష్టవశాత్తూ బస్సులో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.రహదారిపై గుంతను తప్పించబోయే క్రమంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బస్సును కంట్రోల్ చేసే సమయంలో డ్రైవర్ చేతికి స్వల్ప గాయమైంది. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో బస్సులో ప్రయాణిస్తున్న స్కూల్ విద్యార్థులు, ఇతర ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా, రహదారులు బాగోలేకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోయారు. మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి తాటిపల్లి- మక్తక్యాసారం రహదారిని బాగు చేయించాలని వేడుకున్నారు%-.--

## ఇండ్ల నిర్మాణాల పనులను పరిశీలించిన కాంగ్రేస్ నాయకులు



**టీ మీడియా, జులై 30 ,పెబ్బేరు:** తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ఈ రోజు ఉదయం పర్యవేక్షణ చేసి ఇండ్లను త్వరగా బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకొని మొదటి విడతలో భాగంగా వచ్చే ఒక లక్ష రూపాయలను లబ్ధిదారులు పొందాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహాదేవయ్య,చంటి (మొగులన్న),రంగన్న, రాముడు,రాముడు,ఉమేష్ గౌడ్,గ్రామ అధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు,యూత్ అధ్యక్షులు శివకుమార్ అశోక్ పాల్గొన్నారు

## ఆగస్టు 2 న చలో ఢిల్లీ

**- వేముల రమేష్**




**టీ మీడియా వరంగల్, జూలై 30(జిల్లా ప్రతినిధి) :** రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర లీగల్సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్, వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ హల్ లో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 2న న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ ఏ ఐ సి సి లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ సింఘ్వి ఆధ్వర్యంలో జరగనున్న రాజ్యాంగ సవాళ్లు పై జాతీయ సదస్సు ను విజయవంతం చేయాలనీ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గ,తో పాటు అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ హాజరు కానున్నారని అందుకు గాను తెలంగాణ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పిలుపు మేరకు జిల్లా నుండి న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ కోకొండ రమేష్, రాష్ట్ర కన్వీనర్లు ముదసిర్ అహ్మద్ కయ్యుమ్,పోషిని రవీందర్, రాజోజు వేణుగోపాల్,కునూరు రంజిత్ గౌడ్, రాష్ట్ర వైస్ చైర్మన్లు నల్ల మహాత్మా, తోట రాజ్ కుమార్, నిమ్మని శేఖర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్,తో పాటు సీనియర్ నాయకులు పసుల యాక స్వామి,, గునిగంటి శ్రీనివాస్, రఘుపతి, హరి హర కుమార్, అరుణ్ ప్రసాద్, సూరం నరసింహ స్వామి, దయాన్ శ్రీనివాసన్, శ్రీనాథ్, గంప వినోద్ కుమార్, మహేందర్, రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## యువకుడు ఆత్మహత్య

**టీ మీడియా జులై 30:వెల్గటూర్:** డిగ్రీ పాస్ అవ్వడం లేదని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పైడిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెల్గటూర్ మండలంలోని పైడిపల్లి గ్రామానికి చెందిన కూన రఘు22 తండ్రి మల్లేష్,కులం,మాల మృతుడు డిగ్రీ పాస్ అవడం లేదని బాధతో మృతి చెందాడు. మృతుడి తండ్రి మల్లేష్ మాట్లాడుతూ తన కుమారుడు కరీంనగర్ లోని పెట్రోల్ బంక్ లో పని చేస్తూ డిగ్రీ చదివేవాడని కానీ డిగ్రీ లో మూడు సబ్జెక్ట్ లు ఫెయిల్ అయ్యానని, బాదపడేవాడని,డిగ్రీ పాస్ కావాలని పరీక్షలు రాస్తూన్నా పాస్ కావడం లేదని కుటుంబ సభ్యులతో చెబుతూ బాధపడుతూ ఉండేవాడు అని అతని తండ్రి వివరించాడు. మృతుడు ఇంట్లో ఎవరి లేని సమయం చూసి చీరతో ఫ్యాన్ కి ఉరివేసుకున్నాడు అని గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందాడని నిర్ధారించారు. తండ్రి మల్లేష్ పిర్యాదు మేరకు ఎస్సై ఉమసాగర్ కేస్ నమోదు చేసుకొని పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

- **కొత్త పద్ధతిలో ఆసరా ఫించన్ల పంపిణీ**
- **ముఖ గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం**

**టీ మీడియా,జూలై 30,హైదరాబాద్ బ్యూరో :** ఆసరా పింఛన్ల పంపిణీలో భాగంగా ముఖ గుర్తింపు ప్రక్రియ ద్వారా చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం వేలిముద్రల ద్వారా పింఛన్ల అందజేస్తున్న క్రమంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని భావించి ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు పైలట్ ప్రాజెక్టు కింద ములుగు జిల్లాలో పోస్ట్? ఆఫీస్?ల ద్వారానుంచి వివిధ గ్రామాల్లో ముఖ గుర్తింపు ద్వారా పంపిణీకి కార్యాచరణను ప్రారంభించింది.

**పింఛన్ల పంపిణీలో ఆటంకాలు**

ముఖ గుర్తింపు ద్వారా పింఛన్లు అందజేసే క్రమంలో కూడా కొన్ని ఆటంకాలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం కేవలం నెట్ సౌకర్యం కలిగిన ఒక సిమ్‌ను మాత్రమే సమకూర్చింది. వారికి సంబంధిత స్మార్ట్ ఫోన్లను సమకూర్చకపోవడంతో తీవ్ర అవస్థలు తప్పడం లేదు. పింఛన్లు తీసుకునే వారి ముఖంపై సరైన వెలుతురు లేకున్నా, వెనక మరొకరు ఉంటే కూడా గుర్తింపులో ఇబ్బంది కలుగుతోంది. దీంతో కొన్ని సందర్భాల్లో మళ్లీ మొదటికే మోసం అన్నట్లుగా వేలిముద్రలకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.

**కొత్త వేలిముద్రల యంత్రాలు**

గతంలో వాడిన వేలిముద్రల మెషిన్లు కాకుండా ప్రభుత్వం కొత్త వేలిముద్రల యంత్రాన్ని సమకూర్చడంతో దాన్ని సైతం మొబైల్ ఫోన్‌కు అనుసంధానం చేస్తేనే అది పని చేస్తోంది తప్ప లేదంటే అది మొరాయిస్తోంది. తపాలా కార్యాలయాల్లో పని చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లు వారి సొంత ఫోన్లను వీటి కోసం వాడుతున్నారు.



**డాక్ సేవక్‌లకు ప్రత్యేకంగా ట్రైనింగ్**

ఈ క్రమంలో తపాలా సిబ్బందికి ఏదైనా ఫోన్ రావడం, ఛార్జింగ్ అయిపోవడం వంటివి ఎదురైతే లబ్ధిదారులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఫేస్? రికగ్నిషన్? కోసం కొన్ని జిల్లాలో మూడు రోజుల క్రితం తపాలా శాఖలో పనిచేస్తున్న డాక్ సేవక్‌లకు ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇచ్చారు. పింఛన్లు ఇచ్చే క్రమంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు, సాంకేతిక ఇబ్బందులను ఎలా అధిగమించాలనే తదితర అంశాలపై అవగాహనను పొందారు.

**7,552 మంది, రూ.1.93 కోట్లు**

ములుగు జిల్లా వ్యాప్తంగా ఫేస్? రికగ్నిషన్? ద్వారా మొదటి రోజు 7,552 మంది లబ్ధిదారులకు పింఛన్లను విజవంతంగా పంపిణీ చేశారు. సుమారు రూ కోటి 93 లక్షల నగదు లబ్ధిదారులకు అందింది. ఇందులో వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, గీత కార్మికులు దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితరులు ఉన్నారు. జిల్లాలో మొత్తం 30,158 మంది అర్హులకు పింఛన్ అందుతుండగా వారికి ప్రతి నెల రూ.8 కోట్ల 11 లక్షల నగదు పంపిణీ చేస్తున్నారు. ఇంకా 22,606 మందికి రూ.6 కోట్ల 18 లక్షల మేర పింఛను డబ్బులను అందజేయాల్సి ఉంది.

**మూడు నెలలు తీసుకోకుంటే**

వరుసగా మూడు నెలలు పింఛను తీసుకోని వ్యక్తులను వలస వెళ్లినట్లుగా గుర్తించి వారి పింఛన్‌ను రద్దు చేస్తారు. అందులో వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ కార్మికులు, ఫైలేరియా, హెచ్ఐవీ, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కిడ్నీ వ్యాధి బాధితులున్నారు. సాధారణ పింఛను నెలకు రూ. 2,016, ఉండగా దివ్యాంగులకు మాత్రం రూ.4,016 ఇస్తున్నారు.

# పిల్లల ఎదుగుదలను మానిటరింగ్ చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**టీ మీడియా,జూలై 30, పెద్దపల్లి బ్యూరో :**జిల్లాలో 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... జిల్లాలోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరి ఎత్తు, బరువు రెగ్యులర్ గా చెక్ చేయాలని,ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా తప్పనిసరిగా చెక్ చేసి సామ్ (బరువు తక్కువ), మామ్ (ఎత్తు తక్కువ) పిల్లలను గుర్తించాలని అన్నారు.ప్రతి నెలా ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లల ఎదుగుదల మానిటరింగ్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోషక లోపం ఉన్న పిల్లలకు తప్పనిసరిగా బాలామృతం ప్లస్ సరఫరా చేయాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల నమోదు 100% ఉండాలని, మంథని సెక్టార్ లో 66 గర్భిణుల రిజిస్ట్రేషన్ జరిగితే, సుల్తానాబాద్ , గర్రెపల్లి వంటి సెక్టార్ లలో 170 పైగా జరుగుతున్నాయని , లోపాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడీ కేంద్రంలో నమోదయ్యేలా చూడాలని అన్నారు.ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పని చేయాలని,ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరిగిన ప్రతి గర్భిణీ మహిళ తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో రిజిస్టర్ కావాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటే పిల్లల ఎదుగుదల బాగుంటుందని ప్రచారం చేయాలని అన్నారు.గర్భిణీ మహిళల రిజిస్ట్రేషన్ తో పాటు ప్రతి నెలా 21 రోజులు అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా వచ్చేలా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి తక్కువగా వచ్చే గర్భిణులను ట్రాక్ చేయాలని, ప్రతి గర్భిణీ మహిళకు పౌష్టికాహారం అందించాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల అటెండెన్స్ తక్కువగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.గర్భిణీ మహిళలు, బాలింతలు,5 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసమే అంగన్వాడీ వ్యవస్థ ఏర్పాటు చేశామని,పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోతే వారి పోషణ సరిగ్గా ఎలా ఉంటుందని కలెక్టర్ ప్రశ్నించారు.అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లల హాజరు వివరాలను రెగ్యులర్ గా సిడిపిఓ, సూపర్ వైజర్లు రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల కై ఐక్యంగా పోరాడుదాం

**-మద్దెల శ్రీనివాస్**



**టీ మీడియా,జులై 30,గోదావరిఖని :**సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పెరుగుతున్న ధరలకు విరుద్ధంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సరైన వేతనం లేక ఇబ్బందులకు గురవుతున్న కాంట్రాక్ట్ కార్మికులు నర్సరీలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇంతవరకు కూడా జీవో వేతనాలు అమలు కాలేదు సింగరేణి యాజమాన్యం పేపర్ అనౌన్స్మెంట్ చేశారు తప్ప ఇంతవరకు వేతనలపై మళ్ళీ నోరు విప్పని యజమాన్యం సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు ఒకరోజు ఆబ్సెంట్ చేస్తే 500 రూపాయలు కోత పెట్టడం దురదృష్టకరం అత్తక్కువ వేతనాలతో ఇబ్బందులు గురవుతున్న కాంట్రాక్టు కార్మికులకు యజమాన్యం త్వరగా మంచి వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పద్యం రోజుల సమ్మె కాలంలో అమలైన 18 డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని లేని ఎడల ఐక్య ఉద్యమాలతో ఉద్యమాలు చెప్పవని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం.బుధవారం తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ...సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కోసం (టీ సి కే స్) నాయకత్వం లో అనేక పోరాటాలు చేసి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిందన్నారు.సి ఎం పి ఎఫ్ చిట్టి ల కోసం బోనసుల కోసం ఉద్యోగ భద్రత,బ్యాంకు జీతాల కోసం తొమ్మిది రోజుల సమ్మె కానీ 18 రోజుల సమ్మె చేయడం జరిగిందన్నారు.అలాగే హై పవర్ వేతనాల కోసం సమాన పనికి-సమాన వేతనం ఇవ్వాలని, మెరుగైన వేతనాలు పెంచాలని,22వ జీవో ను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం (టీ సి కే స్) ఉద్యమిస్తోందన్నారు.టీ సి కే స్ ఇచ్చే పిలుపులలో కార్మికుల భాగస్వాములు కావాలన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ



**టి మీడియా, జులై 30 ,కౌకుంట్ల**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కౌకుంట్ల మండలాలకు చెందిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా పంపిణీ చేయలేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వంలో జిల్లావ్యాప్తంగా 13వెల రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ అనేది నిరంతరంగా ఉంటుందని,రానివారు మళ్లీ మీసేవ కేంద్రాలలో అప్లికేషన్ చేసుకోవచ్చున్నారు. దేవరకద్ర మున్సిపాలిటీగా చేసి మూడు కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.మరో 15 కోట్ల నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.నెల రోజుల్లోనే దేవరకద్రలోని పాత ఎంపీడీఓ ఆఫీస్ లో కోర్టు ప్రారంభిస్తామని తెలియజేశారు.


## మంచినీటి పైప్ లైన్ ప్రారంభించిన మంత్రి

**టీ మీడియా ,జులై 30 ,అమరచింత:**వనపర్తి జిల్లా అమరచింత మండలం చంద్రప్ప తాండ 12 లక్షలతో బోర్ వెల్స్ మంచినీటి పైప్ లైన్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యు లు వాకిటి శ్రీహరి అనంతరం పిల్లలకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్ శ్యామ్,ప్రకాశం తిరుమలేష్,హనుమంతు నాయక్ హరీష్ నాయక్ రవి నాయక్,సోమ్లా నాయక్ అమర్చిత మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ప్రకాష్ రాజ్ ఈడీ విచారణ

**-బెట్టింగ్ ఆడి ఎవరు మోసపోవద్దు**




**టీ మీడియా జులై30 ,హైదరాబాద్:** బెట్టింగ్ యాప్‌ల కేసులో ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ విచారణ ముగిసింది. దాదాపు ఐదు గంటల పాటు ఆయన్ని ఈడీ అధికారులు విచారించారు. ఆ క్రమంలో ప్రకాష్ రాజ్ స్టేట్‌మెంట్‌ను ఈడీ అధికారులు రికార్డు చేశారు. మరి ముఖ్యంగా జంగిల్ రమ్మీ బెట్టింగ్ యాప్‌లో ప్రమోట్ చేసిన వ్యవహారంపై ప్రకాష్ రాజ్‌కు ఈడీ అధికారులు పలు ప్రశ్నలు సంధించారు. ఆ యాప్ ప్రమోషన్‌లో భారీగా ప్రకాష్ రాజ్ నగదు తీసుకున్నట్లు జోరుగా ప్రచారం జరిగింది.ఈ నేపథ్యంలో ఈ యాప్ ప్రమోషన్‌లో భాగంగా ఎంత నగదు వచ్చిందనే కోణంలో ఆయన్ని విచారించినట్లు తెలుస్తుంది. జంగిల్ రమ్మీ యాప్ ద్వారా తనకు ఒక్క పైసా నగదు కూడా రాలేదని ఈ సందర్భంగా ఈడీ అధికారులకు ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం. అయితే 2016లో జంగిల్ రమ్మీ యాప్‌ను తాను ప్రమోట్ చేశానని ఈడీ అధికారులకు ప్రకాష్ రాజ్ తెలిపారు.కానీ జంగిల్ రమ్మీ యాప్ యాజమాన్యంతో తనకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరగ లేదని ఈడీ అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ.. బెట్టింగ్ ఆడి ఎవరు మోసపోవద్దని ప్రజలకు ఆయన సూచించారు.బెట్టింగ్ యాప్స్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ప్రకాష్ రాజ్‌కు ఇటీవల ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి ప్రకాష్ రాజ్ విచారణకు హాజరయ్యారు. అందులో భాగంగా దుబాయ్‌కి చెందిన బెట్టింగ్ యాప్స్ నుంచి ప్రకాష్ రాజ్ లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు.ఆ దిశగా ఆయన్ని విచారించారు. దుబాయ్ నుంచి ఆపరేట్ అవుతున్న బెట్టింగ్ యాప్స్‌ను పలువురు ప్రముఖ నటులు ప్రమోట్ చేశారు. ఈ నేపథ్యంలో సినీ ప్రముఖులకు బెట్టింగ్ యాప్స్ ద్వారా వచ్చిన నగదును దుబాయ్‌లోనే పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. అందులోభాగంగా గత ఐదేళ్ల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ప్రకాష్ రాజ్ స్టేట్‌మెంట్‌ను వారు పరిశీలించారు. అలాగే గతంలో జరిగిన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై వారికి ప్రకాష్ రాజ్ స్పష్టత ఇచ్చారు. జంగిల్ రమ్మీతో కాంట్రాక్ట్ పూర్తయ్యాక.. మళ్లీ రెన్యూవల్ చేయలేదని వారికి స్టం చేశారు. అలాగే భవిష్యత్తులో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయనని ఈడీ అధికారుల ఎదుట ప్రకాష్ రాజ్ స్పష్టం చేసినట్లు తెలుస్తుంది.

## ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ఏర్పాట్లు

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..**



**టీ మీడియా,జూలై 30, గోదావరిఖని:** అంతర్గాం మండలం ముర్మూరు లో ఆయకట్టు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో క్రీడా ప్రాంగణం, అంబేద్కర్ చౌరస్తాలో మైదానంలో రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి చేస్తున్న ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ...అంతర్గాం మండలం ముర్మూరు ప్రాంతంలో ఎస్సారెస్పీ కాల్వలు 17ఎల్, 27 ఎల్ క్రింద పాలకుర్తి ,అంతర్గం మండలం లో ఉన్న 13,386 ఎకరాల చివరి ఆయకట్టు భూములకు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తయిందని, ఈ ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు.ఆగస్టు 3న. పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఇతర మంత్రుల పర్యటనకు అవకాశం ఉందని, రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం,నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు వంటి కార్యక్రమాలను ఒకే చోట నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య,ఈఈ ఎల్లంపల్లి స్వామి,తహసిల్దారులు రవీందర్, ఈశ్వర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అన్న అని పిలిస్తే

**-వాకిట్లో వాలే నాయకుడు వాకిటి.శ్రీధర్**



**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో:** వనపర్తి పట్టణంలో కొత్త కాలనీలో సమస్యలను పరిష్కరించి మన్ననలు పొందిన శ్రీధర్.ఓటమి ఎరుగని నాయకుడు శ్రీధర్. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు బుధవారం పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్ బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులోని ప్రజలు మాట్లాడుతూ వాకిటి.శ్రీధర్ అని పిలిస్తే వాకిట్లో వాలిపోయే నాయకుడు శ్రీధర్ అని కొనియాడారు. దుర్భేద్యంగా ఉన్న వార్డును సుందరంగా తీర్చిదిద్దిన నాయకులు శ్రీధర్ అని మరోసారి శ్రీధర్ ను గెలిపించుకొని మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటామని వార్డు ప్రజలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ 30వార్డ్ విభజనలో అన్యాయం జరిగింది అని తాను ఎన్నికైన నాటికి ఈ ప్రాంతం ఔట్ స్కర్ట్ లో ఉండి రోడ్లు, విద్యుత్తు మంచినీటి సరఫరా డ్రైనేజీలు లేక చాలా ఇబ్బందిగా ఉండేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 2023లో తెచ్చిన 50కోట్ల టీయుఎఫ్ఐడిసి నిధుల ద్వారా అధికారులతో నాకు ఉన్న సానిహిత్యంతో అత్యధిక నిధులు సాధించి సి.సి రోడ్లు, డ్రైనేజీలు,విద్యుత్తు,మిషన్ భగీరథ పథకం ద్వారా మంచి నీళ్లు సమకూర్చి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపాము అని తెలిపారు. 30వార్డ్ నుండి మున్సిపాలిటీకి అత్యధిక రెవెన్యూ అందుతుందని కాబట్టి ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మిగిలిపోయిన పనులు మంజూరు చేయాలని కోరారు. ఈ పర్యటనలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్,జిల్లా మీడియాకన్వీనర్నందిమల్ల అశోక్,ప్రధానకార్యదర్శి గంధం. పరంజ్యోతి ,మాజీకౌన్సిలర్స్ఉంగ్లం. తిరుమల్,ఎ గన్నయాదవ్,గులాంఖాదరా?న్,స్టార్.రహీమ్,ఇమ్రాన్,మురళీసాగర్నీలస్వామి,నందిమల్ల.రమేష్,బాగ్యరాజ్,జానంపేట.శ్రీనివాసులు,యుగంధర్రెడ్డి,నందిమల్ల.సుబ్బు,సూర్యవంశం.గిరి ,మేస్త్రీ.శ్రీను,అనిపటి.రాము,గోకం.శివ,రామకృష్ణ,ఎం.డి.మహబూబ్, బాలరాజు,కుమ్మరి. రామస్వామి, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో:** తెలంగాణా ప్రభుత్వం అన్ని పురపాలక సంఘులు/కార్పొరేషన్లు యందు 100 రోజుల కార్యాచరణ వనపర్తి మున్సిపాలిటీలో విస్తృతంగా నిర్వహిస్తున్నారు. బుధవారం వనపర్తి మునిసిపాలిటీలోని వివిధ వార్డులలో వనపర్తి మునిసిపాలిటీలోని పొడి %ద% తడి వ్యర్థాల విభజన, సీజనల్ వ్యాధులు, డెంగ్యూ మలేరియా అవగాహన, వీధి పెంపుడు కుక్కలపై ఏబీసీ ప్రచారం, వాణిజ్య లైసెన్స్ నివాసం నుండి వాణిజ్య మార్పిడి, నీటి పన్ను వసూలు,ఎస్‌హెచ్‌జి లోన్ వెరిఫికేషన్, ఆస్తి పన్ను సర్వే, నీటి పన్ను వసూళ్లు కాలువల లోని డిసిల్ట్ %ద% చెత్త తొలగింపు. అట్టి పనులను కమీషనర్ వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డి, డి,ఎం,సి బాలరాజు, సూపర్ వైసర్, వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది పాల్గొనారు. 4, 18, 22,11, 25, 30 వార్డుల యందు వ్యాధులపై అవగాహన కల్పించారు.వనపర్తి మునిసిపాలిటీలోని వివిధ ప్రదేశాలలో వార్డు నెం. 27,15,13,30,16,22,33,28,14 లోని నల్లా డ్రెయిన్లలో డిసిల్ట్ %ద% చెత్త తొలగించడం జరిగింది



# ప్రధానోపాధ్యాయుని సేవలు చిరస్మరణీయం

**టీ మీడియా, జులై 30,వనపర్తి బ్యూరో :** యాపర్ల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పలుస శంకర్ గౌడ్ సేవలు చిరస్మరణీయం అని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి.వామన్ గౌడ్ అన్నారు. బుధవారం పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హై స్కూల్ లో జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వామన్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా పవిత్రమైనదని చక్కటి సమాజాన్ని ఏర్పరచటంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని ఆయన వివరించారు.36 సంవత్సరాల తన ఉపాధ్యాయ జీవితంలో విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాలల అభివృద్ధికి శంకర్ గౌడ్ ఎంతో కృషి చేశారని వామన్ గౌడ్ కొనియాడారు. పెబ్బేర్ మండల విద్యాశాఖాధికారి జయరాములు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడికి శంకర్ గౌడ్ ఒక మార్గదర్శి అని అన్నారు.ఆయన ఉపాధ్యాయుల సమస్యలపై పాఠశాలల వసతులకోసం మంచి పోరాటం సాగించిన గొప్ప వ్యక్తి ఆయన అని పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమానికి కొత్తకోట మాజీ ఎంపీపి గుంత మౌనిక,పెబ్బేరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కరె స్వామి,స్థానిక మాజీ సర్పంచులు నరేందర్ రెడ్డి,ఆనంద్ వీపనగండ్ల ఏంఇఓ నరసింహ, ప్రధానోపాధ్యాయులు నరసింహరావు, ఎవి రావు,సరస్వతీ, వేంకటరమణ,రమేష్ బాబు, విజయవర్దిని,బసన్న, ఉపాధ్యాయ సంఘ నాయకులు బుద్ధారెడ్డి,సూర చంద్ర శేఖర్,కళాకారులు ఉమా మహేష్, సర్వారెడ్డి, వెంకటేష్ ఉపాధ్యాయులు వెంకటేష్ మొయినుద్దీన్, ఈశ్వర్ రెడ్డి శ్రీధర్ బాలమ్మ ఇందిర స్వరాజ్యం బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శంకుస్థాపనలు చేసిన మంత్రి

**టీ మీడియా ,జులై 30, ఆత్మకూరు:**మక్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి పలు శంకుస్థాపనలు చేసి అభివృద్ధి పథంలో మరో ముందడుగు వేశారు. తిప్పడం పల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవనానికి భూమిపూజ చేసి చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి మెరుగైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో తిప్పడంపల్లి గ్రామంలో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.మేడపల్లి గ్రామంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపనగ్రామీణ రవాణా అభివృద్ధికి శ్రీకారం చుట్టుతూ మేడపల్లి గ్రామంలో బీటీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ రోడ్డుతో స్థానికులకు రాకపోకల సౌకర్యం మెరుగవుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజపార్టీలకతీతంగా అర్హులైన లబ్ధిదారులకు అందించనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. నిరుపేదలకు గృహ కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రివర్యులు అన్నారు. ఈ కార్యక్రమాలలో కేశం నాగరాజు గౌడ్ , స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీవో కేసు స్వాధీనం చేసుకుంటాం

## ముగ్గురు ఉగ్రవాదులు హతం

- **రాజ్యసభలో అమిత్ షా వెల్లడి**

**టీ మీడియా ,జులై30 ,ఢిల్లీ బ్యూరో :** పహల్గాం ఉగ్రదాడిలో లష్కరే తోయిబా హస్తం ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు. ఆపరేషన్ మహదేవ్ చేపట్టి అంతం చేసిన ముగ్గురు ఉగ్రవాదులు ఆ ఉగ్రసంస్థకు చెందినవారేనని స్పష్టం చేశారు. వాస్తవానికి పహల్గాం దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల తలపై కాల్చి చంపాలని ప్రజలు కోరుకున్నారని, యాదృచ్ఛికంగా ఆ ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు తలపైనే గురిచూసి కాల్చాయని ఆయన రాజ్యసభలో చెప్పారు. మహిళలు, పిల్లల ముందు మతం అడిగి మరీ చంపేశారని, ఇంత అనాగరిక నేరం ఇంతకు ముందు ఎన్నడూ జరగలేదని అమిత్?షా అన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు రాజకీయాలే ముఖ్యం**

కాంగ్రెస్‌కు జాతీయ భద్రత కంటే రాజకీయాలే ముఖ్యమైపోయాని అమిత్ షా విమర్శలు గుప్పించారు. ఓటు బ్యాంకు రాజకీయాలతో కాంగ్రెస్ సంతృప్తి పడుతోందని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లను పాకిస్థాన్‌కు ఇచ్చేసిందని, కానీ బీజేపీ దానిని తిరిగి భారత్‌లో చేరుస్తుందని అమిత్ షా స్పష్టం చేశారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల వల్లే ఉగ్రవాదం వృద్ధి చెందిందని ఆయన విమర్శించారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ఉంటే, ఉగ్రవాదులపై చర్య తీసుకునే బదులు పత్రాలను పంపి ఉండేదని ఆయన ఆరోపించారు.

**హిందువులు ఎప్పటికీ ఉగ్రవాదులు కాలేరు'**

భారత్‌లో ఉగ్రవాదం పూర్తిగా అంతరించే దిశలో ఉందని, అది కచ్చితంగా అంతం అవుతుందని అమిత్ షా అన్నారు. హిందువులు ఎప్పటికీ ఉగ్రవాదులు కాలేరని, ఈ విషయాన్ని ప్రపంచానికి గర్వంగా ప్రకటిస్తున్నానని తెలిపారు.మరోవైపు అమిత్? షా మాట్లాడడం ప్రారంభించగానే ప్రతిపక్ష పార్టీలు నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడాలని డిమాండ్ చేశాయి. కానీ సభాధ్యక్షులు విపక్షాల డిమాండ్‌ను అంగీకరించలేదు. దీంతో వారు వాకౌట్ చేశారు. అమిత్?షా ప్రసంగాన్ని కొనసాగిస్తూ, కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర హోంమంత్రి చిదంబరంపై విమర్శలు గుప్పించారు.చిదంబరం నా రాజీనామా కోరారు. పహల్గాంలో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందినవారని రుజువు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు ఆపరేషన్ సిందూర్ సమర్థతను కూడా చిదంబరం సవాల్ చేశారు. అంటే కాంగ్రెస్?కు జాతీయ భద్రత కన్నా రాజకీయాలు



ముఖ్యం. అది ఓటు బ్యాంకు రాజకీయాలు, బుజ్జగింపు రాజకీయాల్లో మునిగిపోయింది. కాంగ్రెస్ మనస్తత్వాన్ని చిదంబరం ప్రపంచానికి బహిర్గతం చేశారు. ఓటు బ్యాంకు కోసం వారు పాకిస్థాన్, లష్కరే తోయిబాతో సహా ఉగ్రవాదులు అందరికీ మద్దతు ఇస్తారు' అని అమిత్ షా విమర్శల వర్షం కురిపించారు. ఉగ్రవాదులను ఏరివేసేందుకు చేపట్టిన ఆపరేషన్‌కు 'ఆపరేషన్ మహాదేవ్' పేరు పెట్టడాన్ని ప్రశ్నించిన కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చౌహాన్‌ను అమిత్?షా ఎద్దేవా చేశారు. “శివాజీ మహారాజ్ మొఘలులపై పోరాడినప్పుడు, ఆయన యుద్ధ నినాదం హరహర మహాదేవ్. వాస్తవానికి భారతీయ సైనికులు వివిధ యుద్ధ నినాదాలు మతాలపై ఆధారపడి ఉంటాయి. అయితే వాటికి హిందూ, ముస్లింలతో సంబంధం లేదు. ఉగ్రవాదులను తుదముట్టించేందుకు మన సీఆర్‌పీఎఫ్, సైన్యం, జమ్మూకశ్మీర్ పోలీసులు చాలా కృషి చేశారు. కష్టతరమైన భూభాగంలో ఉంటూ, డ్రోన్‌ల ద్వారా పంపే ఆహారాన్ని తిన్నారు. ఇలా ఉగ్రవాదులను వెంబడించి వారికి తుదముట్టించారు.అని రాజ్యసభలో అమిత్ షా చెప్పారు.

# ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం

**-హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**-దంపతులకు నూతన వస్త్రాలు**





**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో:** ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కళ్ళు గన్న కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి నియోజకవర్గం ఏదుల మండలం చీర్కపల్లి గాంధీనగర్ కాలనీలో దేవరీ రేణుక ఎల్ల స్వామి నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి నియోజకవర్గ మొత్తంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అవుతున్నా యని మరో 2000 ఇండ్లను అదనంగా మంజూరు చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సత్యశీలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, కొంకి వెంకటేష్,వాడల పర్వతాలు, జమ్మి మల్లేష్ యాదవ్, పందెం సుఖేందర్ రెడ్డి, సురేష్ గౌడ్, బాలస్వామి, పరశురాములు, వెంకటస్వామి, రవి, కాశీం, రామకృష్ణ, వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భవిత కేంద్ర కి శంకుస్థాపన**

వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ.8 లక్షల వ్యయం తో చేపట్టనున్న భవిత కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.నూతన వంటగది నిర్మాణానికి భూమి పూజ చేశారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ, రఘు ప్రసాద్, శ్రీశైలం, చందు విద్యాశాఖ అధికారులు మహానంది ఎంఈఓ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**టీ మీడియా ,జులై 30 ,ఆత్మకూరు:**ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా రహమతుల్ల, ఉపాధ్యక్షులుగా డి కృష్ణారెడ్డి, సభ్యులుగా గోవర్ధన్ శెట్టి, వెంకటయ్య, నరేష్ మణెమ్మ, సత్తన్న రవికాంత్,శ్యామ్ కుమార్ కమలాకర్ గౌడ్, మోహన్ అరవింద్ రెడ్డి,విష్ణు, రాజు లను ఎన్నుకున్నారు. ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ని సత్కరించి అభినందనలు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జై మధుసూదన్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడరు. ఈ కార్యక్రమంలో క్రికెటర్ అజారుద్దీన్, ఒబేదుల్లా కొత్వాల్, కేశం నాగరాజు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, శివంత్ రెడ్డి, రాజా సొంభూపాల్,బాలకృష్ణారెడ్డి, వడ్డేమాన్ శివ, పరమేష్ నల్లగొండ శ్రీనివాస్ , కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# గందరగోళంలో అంగన్‌వాడీ లు

**టీ మీడియా,జులై 30,గోదావరిఖని :**రాష్ట్రంలో ఉన్న దాదాపు 65,000 మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పరిస్థితి దయనీయంగా ఉందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి అన్నారు.ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లను,ఆయాలను 65 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి రిటైర్‌మెంట్ చేసిన తరువాత వారికి టీచర్‌కు రూ.2,00,000, ఆయాలకు రూ.1,00,000లు వారికి చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ టీచర్లకు సర్వీసును బట్టి సూపర్‌వైజర్ పోస్టులలో నియమించాలని, కనీస పెన్షన్ రూ.5,000లు చెల్లించకుండా గత 50 సంవత్సరాలుగా గౌరవ వేతనం పొందుతుండగా ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.18,000లు వేతనం చెల్లించాలని, సెంటర్ అద్దెలు, గ్యాస్, ఆరోగ్య లక్ష్మి బిల్లులు ప్రతినెలా చెల్లించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ వీరికి పోటీగా తాత్కాలిక పద్ధతిలో ఒక టీచర్,ఒక ఆయాను నియమించడానికి బదులుగా అంగన్‌వాడీ టీచర్లకు,ఆయాలకు వేతనాలు పెంచి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని లేని యడల రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు,భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సాయిశ్వరి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



# విద్యార్థి పరిషత్ వల్లనే విముక్తి

**-రత్నాకరం అనిరుద్ రాజు**



**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో :** తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో మహా ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో జెండావిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రత్నకారం అనిరుద్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ 2012 జూలై 30న ఉద్యమాల అడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ విద్యార్థుల ఆశయాలను నిలబెట్టింది. ఆంధ్ర పాలకుల మెడలు వంచి నీళ్ళు నిధులు నియామకాలు తెలంగాణ కోసం ఏర్పాటు చేయాలని ప్రత్యేకత తెలంగాణ అభివృద్ధి దేయంగా నాలుగు కోట్ల మంది ఆశయాలకు ఆసరాగా తెలంగాణ విద్యార్థి పరిషత్ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది నాటినుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై తిరుగులేని పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ విద్యార్థి పరిషత్ నాటి నుంచి నేటి వరకు ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేసిన దాఖలాలు లేవన్నారు.టీజీవీపీ ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య – ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు – ఇవన్నింటిపై టీజీవీపీ గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. టీజీవీపీ ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య – ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు – ఇవన్నింటిపై టీజీవీపీ గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వంశీ, జిల్లా కార్యదర్శి కేదార్నాథ్ ,జిల్లా ఉపాధ్యక్షులు సాయి, పట్టణ అధ్యక్షులు శివ, కార్యదర్శి దేవి ప్రసాద్, శ్రీమన్, విజయ్, చందు, లక్ష్మీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం

**-రోడ్డు ఎక్కుతున్న విద్యార్థులు**



**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో :** నాడు కేసీఆర్ పాలనలో గురుకుల విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కారు. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తమ సమస్యల పరిష్కారం కోసం గురుకుల పాఠశాలల విద్యార్థులు రోడ్లెక్కుతున్నారు. గద్వాల జిల్లా అలంపూర్ మండలం పుల్లూరు గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో తాగునీరు రాక ఉప్పు నీరు తాగుతున్నామని, పురుగుల అన్నం తింటున్నామని, మరుగుదొడ్లు సరిగ్గా లేక బహిర్భూమికి పంట పొలాల్లోకి వెళ్తున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరడం కాంగ్రెస్ పాలన వైఫల్యానికి నిదర్శనం. సమస్యల పరిష్కారం కోసం బడిపిల్లల పాదయాత్రను కూడా బెదిరించి విద్యార్థులను డీసీఎంలో ఎక్కించి వెనక్కి తీసుకెళ్లడం కాంగ్రెస్ సర్కార్ నిర్బంధానికి నిదర్శనం.సంక్షేమ గురుకుల పాఠశాలల నిర్వహణను ప్రభుత్వం గాలికి వదిలేసింది.నాగర్ కర్నూలు జిల్లా ఉయ్యాలవాడలో గురుకుల విద్యార్థులు 150 మంది కలుషిత ఆహారం తిని ఆస్పత్రి పాలయిన ఘటన మరవక ముందే పుల్లూరు విద్యార్థులు రోడ్డెక్కడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. గురుకులాల్లో సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. పుల్లూరు గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలపై ఒక ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.

